# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th HAPPY ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 343 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | మంగళవారం 20 ఆగస్టు 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# రుణమాఫీ విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

- వారికి రుణమాఫీ ఎందుకు కాలేదో వెల్లడించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదన్న మంత్రి
- ఆధార్ నెంబర్లు, రేషన్ కార్డులు సరిగ్గా లేక మాఫీ జరగలేదని వెల్లడి
- తెలంగాణలో జరిగిన రుణమాఫీ దేశంలో ఎప్పుడూ జరగలేదన్న మంత్రి




**హైదరాబాద్ పెన్ పవర్:** స్వతంత్ర్య భారతదేశంలో తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం రూ. 2 లక్షలు రుణ మాఫీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను రుణ విముక్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందన్నారు. రుణ మాఫీ విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. వివిధ కారణాలతో రుణమాఫీ జరగని రైతులకు కూడా రుణమాఫీ జరుగుతుందన్నారు.. ఈ సారి నుంచి సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. డేటా క్లియర్ గా ఉన్న వారికి ఇప్పటికే రుణమాఫీ చేశామన్నారు. రైతుల మేలుకోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదన్నారు. రుణమాఫీపై రైతులను గందరగోళపరిచేందుకు బీజేపీ కుట్రలు పన్నుతుందన్నారు, గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం క్రాప్? ఇన్స్యూరెన్స్ లేకుండా చేసిందన్నారు, గత ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులనే ఆదుకోమన్నా.. ఆదుకోలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. రుణమాఫీ కోసం ఆధార్ సవరణలను చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన సీతక్క



- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో రాఖీ కట్టిన మహిళా నేతలు
- భట్టివిక్రమార్కకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క
- బండి సంజయ్‌కు రాఖీ కట్టిన అక్కాచెల్లెళ్లు, రాణి రుద్రమ

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన సీతక్క ఆయనకు రాఖీ కట్టి... మిఠాయి తినిపించారు. ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, రాగమయి, కార్పోరేషన్ చైర్మన్లు శోభారాణి, శారద,

వివరాలు 2లో..


## ఉల్లికి భారీ డిమాండ్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కర్నూలు, ఆగస్టు 19:** దేశవ్యాప్తంగా ఉల్లిగడ్డ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. కొన్ని నెలల క్రితం కేజీ ఉల్లి ధర రూ.20-30 వరకు ఉండగా.. ప్రస్తుతం

వివరాలు 2లో..

## మైండ్ గేమ్ పాలిటిక్స్...



**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్, హైదరాబాద్,ఆగస్టు 19:** కాంగ్రెస్ పార్టీలో భారత రాష్ట్ర సమితి విలీనం అవుతుంది. దానికి అనేక కారణాలు ఉన్నాయి. మీరు చూస్తూ ఉండండి ఇది త్వరలో నెరవేరుతుంది.. బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హోదాలో ఇటీవల చేసిన వ్యాఖ్యలు. ఆయన అలా మాట్లాడాడో లేదో.. వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.. కెసిఆర్ తన పార్టీని బిజెపిలో విలీనం చేస్తారని, ఆయన గవర్నర్ అయిపోతారని, కేటీఆర్ కు ఏదో ఒక పదవి వస్తుందని, హరీష్ రావు తెలంగాణ

వివరాలు 2లో..

## రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్ట్ చేస్తారా?



- రుణమాఫీ కాలేదని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్న హరీశ్ రావు
- నిరసనలు, ఆందోళనలు చేయవద్దనడం హక్కులను కాలరాయడమేనని మండిపాటు
- రైతన్నలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మం డిపడ్డారు. పోలీస్ యాక్ట్ పేరు చెప్పి జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొ ద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా

వివరాలు 11లో..

## సచివాలయంలో మంకీపాక్స్‌పై దామోదర రాజనర్సింహ సమీక్ష

- తెలంగాణలో కేసులు నమోదు కాలేదన్న అధికారులు
- అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచన
- అవసరమైన మెడికల్ కిట్స్, మందులు అందుబాటులో ఉంచాలని సూచన
- గాంధీ, ఫీవర్ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలన్న మంత్రి




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంకీ పాక్స్‌పై వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ, చెన్నైలలో మంకీ పాక్స్ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన

వివరాలు 2లో..

## కొన ఊపిరితో ఉన్నప్పుడు కూడా లైంగికదాడి

### కోల్ కతా డాక్టర్ కేసు

- శరీరంపై 14 తీవ్రమైన గాయాలు
- గొంతు ఎముకలు విరిగిపోయాయ్
- గోళ్లతో గీచిన, కొరికిన దెబ్బలు
- అభయ పోస్టుమార్టం రిపోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** జూనియర్ డాక్టర్ అభయపై కొన ఊపిరితో ఉన్నప్పుడే లైంగికదాడి జరిగినట్టు పోస్టు మార్టం నివేదికలో వైద్యులు తేల్చారు.

వివరాలు 2లో..

## కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు తాత్కాలిక ఊరట



**హైదరాబాద్ పెన్ పవర్:** కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ముడా ల్యాండ్ స్కాం కేసులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టుకు హైకోర్టు సోమవారం రోజు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో విచారణను హైకోర్టు ఆగస్ట్ 29 వరకూ వాయిదా వేసింది. అప్పటివరకూ ఈ కేసులో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఊరట దక్కినట్టయింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా) ప్లాట్ల

వివరాలు 2లో..

## రుణమాఫీపై చర్చకు మేం రెడీ

### హరీశ్‌రావు ఎక్కడి రమ్మంటారో చెప్పండి

### రైతాంగాన్ని కన్ఫ్యూజన్ చేయకండి

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు రుణమాఫీ గురించి మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్కడికి చర్చకు వస్తారో రండి.. అందుకు తామే సిద్ధమే అని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రైతులకు చేసింది ఏంటని ప్రశ్నించారు. 8 నెలల్లో రేవంత్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏంటో డేటా తీసుకు వస్తామని సవాల్ విసిరారు. 2018 - 24 వరకు



వివరాలు 2లో..

## గ్రామస్థాయిలో రెవిన్యూ వ్యవస్థను తీసుకొస్తాం..



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థను ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపకల్పన చేస్తున్న ఈ కొత్త రెవిన్యూ చట్టంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు, రైతులకు మంచి జరుగుతుందన్నారు. త్వరలో రెవిన్యూ అధికారులకు ప్రమోషన్స్? ఉంటాయన్నారు. బీఆర్?ఎస్? ప్రభుత్వం రెవిన్యే వ్యవస్థను చులకన చేసిందంటూ.. గ్రామ రెవిన్యూ అధికారులను

వివరాలు 2లో..

## అక్కడ రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే మేం అధికారంలోకి వచ్చాక తొలగిస్తాం

- సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఎందుకని నిలదీత
- తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని డిమాండ్
- వందలమంది ప్రాణాలు తీసిన నాయకుడి విగ్రహం పెడతారా? అని మండిపాటు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే... తాము అధికారంలోకి వచ్చాక దానిని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటేలా సచివాలయాన్ని

వివరాలు 2లో..

# సంపాదకీయం

## ప్రాణదాతల మాన ప్రాణాలకు భద్రత కరువా..

మనిషి రూపంలో ఉండే దేవుడే వైద్యుడు. అందుకే వైద్యో నారాయణో హరి అంటారు. కానీ మానవత్వం మంటగలిసి కనికరం అన్నదే లేకుండా.. అమానుషమే నీడలా వెంటాడి లేడీ డాక్టర్ల ప్రాణాలు తీస్తోంది. ప్రాణదాతల మాన ప్రాణాలకు భద్రత కరువైంది. సేఫ్టీ, సెక్యూరిటీ లేక ప్రతి క్షణం టెన్షన్ టెన్షన్ గా ఒత్తిడిలో డ్యూటీ చేస్తున్నారు లేడీ డాక్టర్లు. కోల్ కతా డాక్టర్ హత్యాచారం కేసు దేశాన్ని కుదిపేస్తోంది. ఆందోళనలు ఓవైపు, డాక్టర్ల సమ్మె మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతున్నాయి. కోల్ కతా డాక్టర్ కేసు సామూహిక హత్యాచారమా? సీబీఐ విచారణలో అసలు విషయాలు వెలుగులోకి వస్తాయా? అసలేం జరిగింది?ఆదివారాలు లేవు. ఆనందాలు అంతకన్నా లేవు. పర్సనల్ లైఫ్ మాటే లేదు. పేషెంట్ ప్రాణాలు కాపాడటమే విధి. వైద్య వృత్తిని చాలా పవిత్రంగా భావించే డాక్టర్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మెంటల్ ప్రజర్, సేఫ్టీ, సెక్యూరిటీ వంటి సమస్యలు ఉన్నా.. వైద్య వృత్తిలోకి మహిళలు ఎక్కువగా వస్తున్నారు. అలా వృత్తిని నమ్మి ప్రాణాలను నిలబెట్టే ప్రాణదాతల ప్రాణాలకే రక్షణ లేకుండా పోతోంది. లేడీ డాక్టర్లకే కాదు మహిళలకు భద్రత కరువైపోయింది. కోల్‌కత్తా ఘటన ఇప్పటికీ ఓ మిస్టరీయే. ఆగస్టు 9న హత్యాచారం జరిగింది. ఇప్పటికి 10 రోజులు గడిచిపోయాయి. ఇప్పటికీ ఈ కేసులో ఏ పురోగతి కనిపించడం లేదు. సీబీఐ విచారణ జరుగుతోందన్న ఒక్క సమాచారం తప్ప మరేమీ తెలియడం లేదు. అసలు ఎందుకు అత్యాచారం చేశారు..? ఆ అత్యాచారం చేసిన వ్యక్తి అక్కడికి ఎలా వచ్చాడు..? అంత దారుణంగా హింసించి చంపాల్సినంత కక్ష ఏముంది..? ఇలా ప్రశ్నల మీద ప్రశ్నలు తెరపైకి వస్తూనే ఉన్నాయి. వీటిలో దేనికీ ఇంకా సమాధానం దొరకలేదు. ఇలా ఎన్నో "లేదు, కాదు" లు ఉండడం వల్లే పెద్ద కన్‌ఫ్యూజన్ ఏర్పడింది. ఎవరికి తోచిన "థియరీ" వాళ్లు చెబుతున్నారు.ట్రైనీ డాక్టర్‌తో పాటు పని చేసే వాళ్ల వర్షన్ మాత్రం ఈ కేసుని మలుపు తిప్పేలా కనిపిస్తోంది. ఆమెని టార్గెట్ చేసి చంపారన్నది వాళ్లు చెబుతున్న థియరీలోని సారాంశం. అదే ఎందుకు అని ప్రశ్నిస్తే వాళ్లు చెప్పిన సమాధానాలు సంచలనం కలిగిస్తున్నాయి. "ఓ సీనియర్ వల్ల నా కూతురు చాలా ఇబ్బంది పడింది" అని వెల్లడించారు. వాళ్లు చెప్పిన దాన్ని బట్టి చూస్తే హాస్పిటల్‌లో ఏదో రాజకీయం జరిగి ఉండాలన్న అనుమానం వ్యక్తమవుతోంది. ఇక కొలీగ్స్ చెబుతున్న అంశాలూ కీలకంగా మారాయి. ఈ కేసులో సంజయ్ రాయ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. బాధితురాలి కొలీగ్స్ ఇదే పేరుని పదేపదే ప్రస్తావిస్తున్నారు. "ఇది కేవలం హత్యాచారం కేసు కాదు. అంతకి మించి ఇంకేదో కుట్ర ఉంది. ఆమె సెమినార్ హాల్‌లో ఒంటరిగా ఉందని ఆ వ్యక్తికి ఎలా తెలిసింది" అని ప్రశ్నిస్తున్నారు తోటి వైద్యులు. ఇక మరో సంచలన విషయం ఏంటంటే...హాస్పిటల్‌లో పెద్ద ఎత్తున డ్రగ్ రాకెట్ జరుగుతోంది, ఆ రహస్యాలన్నీ బాధితురాలికి తెలిసిపోయి ఉంటాయని అంటున్నారు. అందుకే..ఆ రహస్యాలు ఎక్కడ బయటపెడుతుందో అన్న భయంతో ఆమెని ఇంత దారుణంగా చంపేసి ఉంటారని కొందరు అనుమానిస్తున్నారు.అయితే...కొందరు ఆమెని కావాలనే టార్గెట్ చేసి ఎక్కువ గంటలు పని చేయించినట్టు చెబుతున్నారు. ఆమె డైరీలో కూడా ఈ వర్క్ ప్రెజర్ గురించి రాసుకున్నట్టు తల్లిదండ్రులు ఇప్పటికే వెల్లడించారు. ఒక్కోసారి 36 గంటల పాటు కంటిన్యూగా పని చేయాల్సి వచ్చింది. ఈ ఘటన జరిగిన రోజు రాత్రి హాస్పిటల్ మాజీ ప్రిన్సిపల్ కనిపించకుండా పోయాడు. సీబీఐ రంగంలోకి దిగాక ఆయనపై నిఘా పెంచింది. ఆ రాత్రి ఎక్కడున్నారని విచారిస్తోంది. ఆయన చెప్పిన వివరాలను, హాస్పిటల్‌లోని మిగతా వైద్యుల వర్షన్‌ని పోల్చుకుని చూసుకుంటోంది సీబీఐ. తెల్లవారుజామున 3-5 గంటల మధ్యలో ఈ హత్యాచారం జరిగినట్టు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తేలింది. ఆ టైమ్ కూడా ఈ కేసుని ఛేదించడంలో కీలకంగా మారనుంది. జూనియర్ డాక్టర్ పై ఘటనలో ప్రచారం అవుతున్న విషయాలపై పోలీసులు స్పందించారు. సోషల్ మీడియాలో, ప్రధాన మీడియాల్లో ప్రచారం అవుతున్న విషయాల్లో చాలా వరకు నిజం కాదని, ఆ వదంతుల్లో వాస్తవం లేదని కోల్‌కతా పోలీసులు కొట్టిపారేశారు. డాక్టర్ పోస్టుమార్టం ప్రక్రియ మేజిస్ట్రేట్ ఎదుట జరగగా, వీడియో తీశారు. అయితే ఆమె శరీరంలో ఎక్కడా ఎముకలు విరిగినట్లు పోస్టుమార్టం రిపోర్టులో లేదన్నారు కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినేశ్ గోయల్.. సామూహిక అత్యాచారం జరిగిందని, శరీరంలో దాదాపు 150 మిల్లీగ్రాముల వీర్యం ఉందన్న ప్రచారంలో నిజం లేదన్నారు. డాక్టర్ తల్లిదండ్రులు కోర్టులో వేసిన పిటిషన్ వల్లే చాలా వరకు వదంతులు పుట్టుకొచ్చాయన్నారు. వినేశ్ గోయల్ మాట్లాడుతూ.. ట్రెయినీ డాక్టర్ శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం గుర్తించారనేది నిజం కాదన్నారు. కొందరు ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ఈ కేసు వివరాలపై దుష్ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ట్రెయినీ డాక్టర్ ది "అసహజ మరణం"గా పోలీసులు కేసు నమోదు చేయడం సైతం వివాదాస్పదమైంది. ఆసుపత్రి నుంచి పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంపై కలకత్తా హైకోర్టు ప్రశ్నించింది. ఎలాంటి ఫిర్యాదు రానప్పుడు అసహజ మరణం కేసు నమోదు చేయడం సాధారణ ప్రక్రియ అన్నారు. కేసు ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తమపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆమె తల్లిదండ్రులు కొందరు అనుమానితుల పేర్లను సీబీఐకి ఇచ్చారని, కొన్ని సోషల్ మీడియా పోస్టులతో సహచర డాక్టర్లను అనుమానితులుగా ప్రచారం జరిగింది. కానీ వాస్తవం ఏంటంటే.. ఇప్పటివరకూ ఒక్క వాలంటీర్ సంజయ్ రాయ్ పేరు మినహా ఏ ఇతర అనుమానితుల పేర్లను రికార్డుల్లో పేర్కొనలేదు. నిందితుడైన వాలంటీర్ ను పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.రాత్రివేళ ప్రభుత్వ ఆసుపత్రిలో పీజీ సెకండియర్ చదువుతున్న జూనియర్ డాక్టర్ విధుల్లో ఉన్నారు. కానీ అనూహ్యంగా మరుసటి రోజు ఉదయం 10 గంటలకు హాస్పిటల్ సెమినార్ హాలులో ఆమె అర్ధనగ్న స్థితిలో చనిపోయి కనిపించారు. దేశ వ్యాప్తంగా నిరసన, ఆందోళన జరగడంతో ఈ కేసును కలకత్తా హైకోర్టు సీబీఐకి బదిలీ చేసిందినిర్భయ, దిశ లాంటి చట్టాలు వచ్చినా అఘాయిత్యాలు మాత్రం ఆగడం లేదు. మహిళలను ఈ భయం ఇంకెన్నాళ్లు వెంటాడుతుంది? శారీరక దాడులు తప్పేది ఎప్పుడు? మహిళలకు గాంధీజీ కలలుకన్న స్వాతంత్ర్యం రానట్లేనా?

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

# రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్ట్ చేస్తారా?

- మొదటి పేజీ తరువాయి

నిరసన తెలియచేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని తమ పార్టీ ఖండిస్తోందనన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగివేసారి పోతున్నారని విమర్శించారు. ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లోనే చివరకు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఒకవైపు రైతు బంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని వ్యాఖ్యానించారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా? లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా? అంటూ రైతాంగం కన్నీరు పెట్టుకుంటోందన్నారు. ఏకకాలంలో ఆగస్ట్ 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యారని విమర్శించారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారన్నారు.

కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. "ఎద్దు ఏడ్చిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేద"న్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ అరెస్టులను నిరసిస్తూ రైతాంగానికి మద్దతుగా బీఆర్ఎస్ కార్యాచరణను ప్రకటిస్తుందని హెచ్చరించారు.

# అక్కడ రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే మేం అధికారంలోకి వచ్చాక తొలగిస్తాం

- మొదటి పేజీ తరువాయి

కడితే కాంగ్రెస్ ప్రభుత్వం దాని ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమేమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.
సోమవారం ఆయన బీఆర్ఎస్ భవన్‌లో రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమేమిటని నిలదీశారు. రాజకీయాల్లో అధికారం, పదవులు శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం ఉందో చెప్పాలని నిలదీశారు. వందలమంది ప్రాణాలు తీసిన నాయకుడి విగ్రహం పెడతారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం ఏర్పాటు దారుణమన్నారు. రాష్ట్రంలో రాజీవ్ పేరుతో ఉన్న రింగ్ రోడ్డు, హైదరాబాద్ విమానాశ్రయం సహా ఇతర సంస్థల పేర్లను సైతం మారుస్తామని హెచ్చరించారు. తెలంగాణలో ఇందిరాగాంధీ, రాజీవ్ పేర్లతో హైదరాబాద్‌లో చాలానే ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇప్పటికైనా మారకుంటే అధికారంలోకి వచ్చాక తాము మారుస్తామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ మనసు మార్చుకుని సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో లేదా రేవంత్ రెడ్డి తన ఇంట్లో పెట్టుకోవచ్చని ఎద్దేవా చేశారు.

# కోన ఊపిరితో ఉన్నప్పుడు కూడా లైంగికదాడి

- మొదటి పేజీ తరువాయి

గొంతునులమడంతో ఎములకు విరిగిపోయాయని తెలిపారు. ఒంటిపై మొత్తం 14తీవ్రమైన గాయాలున్నట్లు వెల్లడించారు. గొంతు ఎముకలు విరిగిపోయాయని, అభయ శరీరంపై కొరికిన గాట్లు, గోళ్లతో గీచిన గాయాలు ఉన్నాయని నివేదికలో తెలిపారు. బలవంతంగా లైంగిక దాడి జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్లు ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో అధిక మొత్తం రక్తస్రావం జరిగినట్లు పోస్ట్‌మార్టంలో గుర్తించారు.ఆ సమయంలో ఆమె నిందితుడితో శక్తిమేరకు పోరాడి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. నిందితుడు సంజయ్ రాయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కన్పించాయట. బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా.. ఆమె గోళ్లలోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్లు తెలుస్తోంది.

### శరీరంపై బెడ్‌షీట్ కప్పి

మరోవైపు, వైద్యురాలి మృతదేహాన్ని తొలిసారి చూసిన ఓ సాక్షి మీడియాతో మాట్లాడారు. "సెమినార్ హాల్‌లోని పోడియం దగ్గర ఆమె విగతజీవిగా కన్పించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగిపోయింది. ట్రౌజర్స్ కన్పించలేదు. మెడ నుంచి మోకాలి వరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయి" అని ఆ సాక్షి ఓ జాతీయ మీడియాకు వివరించారు.
సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించి నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సచివాలయంలో మంకీపాక్స్‌పై దామోదర రాజనర్సింహ సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

అధికారులతో ముందస్తు జాగ్రత్తలపై సమీక్షించారు. తెలంగాణలో ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు... మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.
వివిధ రాష్ట్రాల నుంచి చాలామంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. తరుచూ ప్రయాణాలు చేసేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ టెస్ట్ చేయాలని సూచించారు.అవసరమైన మెడికల్ కిట్స్, మందులను అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. గాంధీ ఆసుపత్రి, ఫీవర్ ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన సీతక్క

- మొదటి పేజీ తరువాయి

సుజాత కూడా సీఎంకు రాఖీ కట్టారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ ముఖ్యమంత్రికి రాఖీ కట్టారు.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు కూడా సీతక్క, ఎమ్మెల్యే రాగమయి రాఖీ కట్టారు. కోకాపేటలో మంత్రి హరీశ్ రావుకు పలువురు బీఆర్ఎస్ మహిళా నేతలు రాఖీ కట్టారు.
కేంద్రమంత్రి బండి సంజయ్‌కు ఆయన అక్కా చెల్లెళ్లు, బీజేపీ నాయకురాలు
రాణి రుద్రమ రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. కరీంనగర్ చైతన్యపురిలోని కేంద్రమంత్రి నివాసంలో ఘనంగా రాఖీ వేడుకలు జరిగాయి.

# రుణమాఫీపై చర్చకు మేం రెడీ

- మొదటి పేజీ తరువాయి

వ్యవసా యేతర భూములకు రైతుబంధు రూ.25,676 కోట్లు ఇచ్చారని.. అందులో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు అందాయని ఆరోపించారు. గాంధీభవన్‌లో కోదండరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'ఔటర్ రింగ్ రోడ్డులో భూమి కోల్పోతే నష్టపరిహారం ఇచ్చారు. మొన్నటి వరకు కూడా రైతు బంధు వచ్చింది. మీ ప్రభుత్వం మాదిరి నాలుగు గోడల మధ్య కూర్చొని నిర్ణయాలు తీసుకోం. రైతులకు రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉంటే.. ఆ పైన ఉన్న మొత్తం చెల్లిస్తే..రూ 2 లక్షలను ప్రభుత్వం మాఫీ చేస్తుంది. రైతాంగాన్ని అనవసరంగా బీఆర్ఎస్ నేతలు కన్ఫ్యూజన్ చేయకండి. ధరణితో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మీ పాలనలో రైతులు కోలుకోలేని రీతిలో అప్పుల పాలయ్యారు. మీ వద్ద రుణమాఫీ కానీ రైతుల జాబితా ఉంటే ప్రభుత్వానికి పంపండి. కానీ గాలి మాటలు మాట్లాడకండి. మీరు ధరణితో చేసిన తప్పులు ఆర్వోఆర్ చట్టం అమలుతో బయటపడతాయి'అని తెలిపారు.

### కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు

# తాత్కాలిక ఊరట

- మొదటి పేజీ తరువాయి

కేటాయింపు స్కాంలో కర్నాటక సీఎం సిద్ధరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ పర్మిషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. మైసూరు చుట్టుపక్కల భూములను 'ముడా' సేకరించి డెవలప్ చేసి 50:50 శాతం కింద భూయజమానులకు ప్లాట్లు కేటాయించేది. అయితే ముడా ల్యాండ్ డెవలప్?మెంట్ స్కీంపై తీవ్ర ఆరోపణలు రావడంతో దర్యాప్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం జులై 14న హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీఎన్ దేశాయ్ ఆధ్వర్యంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే ఈ స్కీంలో భాగంగా సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి చెందిన 3.16 ఎకరాల భూమిని ముడా తీసుకుంది. పరిహారం కోసం ఆమె 2014లో దరఖాస్తు చేసుకున్నారు. 2021లో బీజేపీ ప్రభుత్వ హయాంలో ఆమెకు ప్లాట్లు కేటాయించారు. ఆమె నుంచి సేకరించిన భూమి విలువ కంటే ప్లాట్లు కేటాయించిన ఏరియాలో భూమి విలువ ఎన్నో రెట్లు ఎక్కువని ఆరోపణలు వస్తున్నాయి. ప్రదీప్ కుమార్ ఎస్పీ, టీజే అబ్రహం అనే వ్యక్తులు ఈ వ్యవహారంపై ఇటీవల పిటిషన్? దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్‌కు ఎందుకు అనుమతి ఇవ్వకూడదో ఏడు రోజుల్లోగా తన సమాధానాన్ని ఇవ్వాలంటూ జులై 26న సీఎం గవర్నర్ థావర్ చంద్ సిద్ధరామయ్యకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. షోకాజ్‌ను ఉపసంహరించుకోవాలని ఆగస్టు 1న రాష్ట్ర కేబినెట్ గవర్నర్?కు సూచించింది. అయితే సీఎం సిద్ధరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు శనివారం గవర్నర్ పర్మిషన్ ఇచ్చారు. గవర్నర్ నిర్ణయంపై శనివారం రాత్రి రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

# మైండ్ గేమ్ పాలిటిక్స్...

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడవుతారని అన్నారు. నిజానికి పై వ్యాఖ్యలు కింది స్థాయి నాయకులు చేస్తే పెద్దగా విలువ ఉండేది కాదు. వాటిని లెక్కలోకి తీసుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. ఆ వ్యాఖ్యలు చేసింది సాక్షాత్తు బండి సంజయ్, రేవంత్ రెడ్డి కాబట్టి పరిగణలోకి తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. అయితే వారు చేసినట్టుగా భారత రాష్ట్ర సమితి విలీనం సాధ్యమవుతుందా.. అది అంత సులభమా.. అలా చేస్తే భారత రాష్ట్ర సమితికి ఎలాంటి లాభం చేకూరుతుంది.. అనేవి డిబేటబుల్ ప్రశ్నలు. భారత రాష్ట్ర సమితిని విలీనం చేస్తామని అంటున్న మాటలు ఇవాల్టివి కావు. గతంలో 2004 లో కాంగ్రెస్ పార్టీతో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పొత్తు పెట్టుకుంది. అప్పట్లో హరీష్ రావు మంత్రి అయ్యారు. కెసిఆర్ కేంద్ర మంత్రి అయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి బయటికి వచ్చింది. 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ రాష్ట్ర సమితి విలీనం అవుతుందని వార్తలు వినిపించాయి. అయితే అవి వాస్తవరూపం దాల్చలేదు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. 2018 ఎన్నికల్లోనూ తెలంగాణ రాష్ట్ర సమితి అధికారాన్ని దక్కించుకుంది. ఈ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీని ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలో.. అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టింది. 2023 ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఫినిక్స్ పక్షి లాగా దూసుకొచ్చింది. అధికారాన్ని దక్కించుకుంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కెసిఆర్ కుమార్తె కవిత అరెస్టు అయ్యారు. ప్రస్తుతం ఆమె ఢిల్లీలో శిక్ష అనుభవిస్తున్నారు. గత ఐదు నెలలుగా జైల్లో ఉంటున్నారు. ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టులు సమ్మతం తెలపడం లేదు. ఈ దశలో కవితకు బెయిల్ రావాలంటే కచ్చితంగా కేసీఆర్ తన పార్టీని బిజెపిలో విలీనం చేస్తారని.. కెసిఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు మంత్రి పదవి, హరీష్ రావుకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడి పదవి లభిస్తుందని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. కెసిఆర్ తన పార్టీని కాంగ్రెస్లో విలీనం చేస్తారని.. ఎందుకంటే ఆయన ప్రభుత్వ హయాంలో ఎన్నో అవకతవకలు జరిగాయని.. వాటిపై విచారణ నిలుపుదల చేయాలంటే కచ్చితంగా కేసీఆర్ తన పార్టీని కాంగ్రెస్లో విలీనం చేయాల్సిందేనని పేర్కొన్నారు.భారత రాష్ట్ర సమితికి గత అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు వచ్చాయి. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలు వచ్చాయి. ఇక ఆ పార్టీ కి భాస్ గా కెసిఆర్ ఉన్నారు. మనదేశంలో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలలో భారత రాష్ట్ర సమితి కూడా ఒకటి. వ్యూహాత్మక పొత్తులు.. ఎన్నికల్లో సహకారం వంటి అంశాల ఆధారంగా ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీలకు మద్దతు పలికాయి. ఇప్పటికీ ఆ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. ఇలాంటి రాజకీయాలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో భారత రాష్ట్ర సమితి విలీనం అనేది దాదాపు అసాధ్యమని.. మీడియాలో ఎప్పటికీ ఫోకస్ మోడ్ లో ఉండాలి కాబట్టి రాజకీయ నాయకులు అలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని.. రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జేడీయూ, డీఎంకే, అన్నా డీఎంకే, ఆర్జేడీ వంటి పార్టీలు జాతీయ పార్టీలలో విలీనం అవుతాయని గతంలో వార్తలు వచ్చాయి.. వాస్తవానికి అవేవీ కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం తెలంగాణలో భారత రాష్ట్ర సమితి కూడా జాతీయ పార్టీలలో విలీమవుతుందని వార్తలు వస్తున్నాయి. చివరికి అవి వార్తలు గానే మిగిలిపోతాయి. కాకపోతే రాజకీయ నాయకులు చేసే వ్యాఖ్యల వల్ల మీడియాకు ఒక మసాలా దొరుకుతుంది. ఆ వార్తలు చదివే వారికి కాస్త కాలక్షేపం లభిస్తుంది. అంతే అంతకుమించి ఏమీ లేదు.

# వాతావరణ శాఖ హెచ్చరిక: రాగల మూడు రోజుల్లో వర్షాలపై తాజా అప్డేట్ ఇదే..



హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఆదివారం రోజు ఉత్తర అంతర్గత కర్ణాటక మరియు పరిసర తెలంగాణ ప్రాంతం వద్ద కొనసాగిన ఆవర్తనం ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది. నిన్నటి ద్రోణి, ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న ఆవర్తనం నుంచి తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తులో కొనసాగుతున్నది. ఈ కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. షేక్?పేట్ ఫ్లై ఓవర్?పై తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

షేక్?పేట్, ఫిలింనగర్, గచ్చిబౌలి, గోల్కొండ, మెహిదీపట్నం, టోలిచౌకి, నానక్?రాం గూడ రూట్?లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.ఒక్కసారిగా దంచి కొట్టిన వర్షం కారణంగా వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మాన్?సూన్ టీమ్స్ రోడ్లపై వాటర్ లాగింగ్ ఏరియా క్లియర్ చేస్తుంటే.. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసే పనిలో తలమునకలై ఉన్నారు. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల ఉన్నట్టుండి భారీ వర్షం కురిసింది. ఉరుములు లేవు. మెరుపులు లేవు. కాసేపట్లో మబ్బులు కమ్మాయి. కుండపోత కురిసింది.జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠితో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారుల ఇక్కట్లు మాటలతో వర్ణించలేం. మాసబ్ట్యాంక్, ప్యారడైజ్, షేక్ పేట్ నాలా , రసూల్‌పుర, బేగంపేట, ఎన్టీఆర్ భవన్, జూబ్లీచెక్‌పోస్ట్‌లో ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు చాలా ఇబ్బందిపడ్డారు. %+ఎవీజ%, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర ప్రజలను హెచ్చరించారు.

## వరద నీటిలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు




నిజామాబాద్? లో వర్షం దంచి కొట్టింది. పలు ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోయాయి. రైల్వే కమాన్? దగ్గర భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. అటుగా వస్తున్న ఆర్టీసీ బస్సు వరదనీటిలో చిక్కుకుంది. బస్సులోని ప్రయాణికులు బిక్కు బిక్కుమంటున్నారు. ఈ సమయంలో ఆర్టీసీ బస్సును ఆపేసిన డ్రైవర్? పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు బస్సులోని ప్కయాణికులను రక్షించారు. కుండపోత వానతో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. నిజామాబాద్? లో 7 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు అయిందని సమాచారం అందుతోంది.

## బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు శుభవార్త.. తిప్పలు తప్పనున్నయ్..!




కేంద్ర ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు శుభవార్త చెప్పింది. దేశవ్యాప్తంగా అన్ని సర్కిల్స్?లో బీఎస్ఎన్ఎల్ 4జీ ట్రయల్స్ పూర్తయ్యాయి. దీంతో.. వీలైనంత త్వరగా దేశంలోని అన్ని ప్రాంతాలకు 4జీ సేవలను విస్తరించాలని బీఎస్ఎన్ఎల్ నిర్ణయించింది. బీఎస్ఎన్ఎల్ సీనియర్ అధికారి సమాచారం ప్రకారం..4జీ ట్రయల్స్ ఆశాజనకంగా ఉండటంతో అక్టోబర్ 2024 నుంచి దేశవ్యాప్తంగా 4జీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ సిద్ధమైంది. దేశంలో 25 వేలకు పైగా 4జీ టవర్స్ ఇప్పటిదాకా ఏర్పాటు చేశారు. అంతేకాదు.. బీఎస్ఎన్ఎల్ కస్టమర్ల కోసం 4జీ సిమ్ కార్డ్స్ కూడా రెడీ అవుతున్నాయి. ఇదిలా ఉండగా వాస్తవానికి బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలను వేగవంతంగా అందించడంలో ఇతర ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోల్చితే వెనుకబడే ఉంది. జియో, ఎయిర్?టెల్, వొడాఫోన్?ఐడియా(వీఐ) సూపర్ స్పీడ్?తో 5జీ సేవలను అందిస్తుంటే.. బీఎస్ఎన్ఎల్ ఇప్పటికీ 4జీ సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం కోసం నానా తంటాలు పడుతుండటం గమనార్హం.
బీఎస్ఎన్ఎల్ ఇప్పటికీ 2జీ, 3జీ ఇంటర్నెట్ సేవలను మాత్రమే సంతృప్తికర స్థాయిలో అందిస్తుందంటే రేసులో ఎంత వెనుకబడిందో అర్థం చేసుకోవచ్చు. డేటా సెంటర్స్ సెటప్ కోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఙజూ%) ఇటీవల రూ.15 వేల కోట్లు బీఎస్ఎన్ఎల్?లో ఇన్వెస్ట్ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా బీఎస్ఎన్ఎల్?లో టీసీఎస్ ఇన్వెస్ట్ చేసినట్లు తెలిసింది. భారత్?లోని 1000 మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో హై స్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందించడమే టీసీఎస్, బీఎస్ఎన్ఎల్ భాగస్వామ్య ముఖ్య ఉద్దేశం. ఈ 1000 గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ ఇప్పటికే 4జీ ట్రయల్స్ నిర్వహించింది. ఈ పరిణామం బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు కాస్త ఊరట కలిగించే విషయమనే చెప్పాలి.

## వైన్స్ క్యాషియర్ కిడ్నాప్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ సంగారెడ్డి, ఆగస్టు 19:** జిన్నారం మండలం సోలాక్ పల్లి గ్రామం వజ్రవైన్స్ లో క్యాషియర్ గా పనిచేస్తున్న నరేష్ అనే వ్యక్తిని వైన్స్ యాజమాన్యం కిడ్నాప్ చేసింది. డబ్బుల్లో తేడా వచ్చినందుకు కిడ్నాప్ చేసి పోన్ లాక్కొని 24 గంటలు రాడ్లతో కట్టెలతో కొట్టి నరకయాతన చేశారంటూ బాధితుడు నరేష్ ఆరోపించాడు. నరేష్ ఇంటికి రాకపోవడంతో స్థానిక బీజేపీ నాయకుడు ఈర్లరాజు సహాయంతో బాధితుడి భార్య పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు జోక్యంతో నరేష్ ని జిన్నారం పోలీసులకి బాధితుడిని నిందితులుఅప్పచెప్పారు. నరేష్ అమీన్ పూర్ మండలం పటేల్ గూడ ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నాడు.

## అమ్మ పూలు అమ్మి తిండి పెడుతుంటే.. అన్నం మానేసి ఐ ఫోన్ కొనిపించుకుంటాడా..!



చేతులు, కాళ్లు బాగానే ఉన్నాయి.. నిక్షేపంగా ఉన్నాడు.. అలాంటి కుర్రోడికి ఓ కోరిక పుట్టింది.. ఐఫోన్ కొనాలని.. అది కూడా ఉద్యోగం చేసి.. కష్టపడి పని చేసి సంపాదించిన సొమ్ముతో కాదు.. ఇంట్లో వాళ్లు ఇచ్చే డబ్బుతో జల్సాగా ఐఫోన్ తో తిరగాలని.. ఇదే విషయాన్ని ఇంట్లో తల్లికి చెబితే.. ఐఫోన్ లేదు ఏమీ లేదు అని చెప్పింది.. ఎందుకో తెలుసా.. ఆ తల్లి కష్టపడితేనే ఈ కుర్రోడి కడుపు నిండేది.. అవును.. ఆ తల్లి ఊరిలోని ఓ గుడి బయట పూల అమ్ముతూ ఉంటుంది.అలాంటి తల్లి పరిస్థితిని అర్థం చేసుకోకుండా ఐఫోన్ కొనివ్వాలని రాచిరంపాన పెట్టాడు ఆ కొడుకు. ఐ ఫోన్ కోసం.. మూడు రోజులు అన్నం తినలేదు.. పచ్చి మంచినీళ్లు ముట్టలేదంట.. కొడుకు నిరాహార దీక్షతో.. అప్పు చేసి మరీ ఆ తల్లి.. ఐ ఫోన్ కొనిచ్చింది.. చేతిలో డబ్బులతో మొబైల్ షోరూంలో కనిపించిన ఆ కుర్రాడిని ఓ యూట్యూబర్ చేసిన ఇంటర్వ్యూ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తుంది.. ఏదో అనుకుంటే.. ఇంకేదో అయినట్లు.. ఈ వీడియోపై విపరీతమైన ఆగ్రహంతో కూడిన తిట్లను తిడుతున్నారు నెటిజన్లు.
నిక్షేపంగా ఉన్న ఆ కుర్రోడు చదువు కోసం.. ఉద్యోగం కోసం.. ంంకోచింగ్ కోసం.. వ్యాపారం కోసం ఇలా దీక్ష చేసి డబ్బులు తీసుకుంటే పర్వాలేదు కానీ.. ఐ ఫోన్ కోసం అన్నం మానేసి సాధించుకుంటావా అంటూ తిట్టిపోస్తున్నారు.. ఈ వయస్సులో పూలు అమ్మి వచ్చిన డబ్బులతో తల్లి పోషిస్తుంటే.. కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా ఐ ఫోన్ కోసం వేధించి.. సాధించిన ఆ కుర్రోడి ఆలోచన క్రూరంగా ఉందంటూ మరికొంత మంది నెటిజన్లు తిట్టిపోశారు.కుటుంబ బాధ్యతలు, తల్లిదండ్రులు పడే కష్టం.. చేస్తున్న పని.. వచ్చే సంపాదనపై ఏ మాత్రం అవగాహన లేకుండా పెరుగుతున్న ఇలాంటి కొడుకు భవిష్యత్?లో ఏం బాగుపడతాడు అంటూ మరికొందరు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వీడియో తీసిన ఆ యూట్యూబర్?నూ వదల్లేదు.. ఇలాంటి వీడియో వల్ల ఈ సమాజానికి వచ్చే ప్రయోజనం ఏంటీ.. ఇలాంటి పనికిమాలిన వీడియో చూసి.. మరికొంత మంది ఇలా తయారు అవుతారు కదా.. ఇలాంటి వాటిని ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నారు అంటూ యూట్యూబర్?ను సైతం ఆడేసుకున్నారు నెటిజన్లు.

## పెట్రోల్ బంక్ లో వాటర్

### తార్నాక ఏజెన్సీ హెచ్ పి పెట్రోల్ నీళ్లు



**సికింద్రాబాద్,పెన్ పవర్ ఆగష్టు 19:** తార్నాక పెట్రోల్ హెచ్ పి బంకులో 06 టూవీలర్ వాహనాల్ లో పెట్రోల్ పోయించుకుంటే పెట్రోల్ తో పాటు వాటర్ కూడా వచ్చింది. బంకు నుండి పెట్రోల్ కు బదులు వాటర్ రావడంతో వాహనదారులు ఆందోళన కు దిగారు. తార్నాక ఏజెన్సీ హెచ్ పి పెట్రోల్ బంక్ మేనేజర్ నిర్లక్ష్యమైన సమాధానం చెప్పడంతో ఆందోళన దిదారు. కారు లో పెట్రోల్ వాహనదరుడు పోయించుకున్నాడు. కొద్దిసేపటి తరువాత కారు లో సమస్య రావడం తో చెక్ చేసాడు. పైపులో నుండి నీళ్ళు రావడంతో పెట్రోల్ బంక్ ముందు ఆందోళన చేసారు.

## పొంగిపొర్లుతున్న వాగులు.. వంకలు.. ఆదిలాబాద్ జిల్లాలో పలు గ్రామాలకు రాకపోకలు బంద్?



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు నిండుతుండగా, ప్రాజెక్టుల్లోకి వరద పెరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి వస్తాడన్న నమ్మకం కనిపించడం లేదు. చాలా చోట్ల రోడ్లపై నీరు ప్రవహిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం చిద్దారి ఖానాపూర్ లో బారి వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో సట్వాజిగూడ ,మార్కాగూడ ,బుర్సాన్ పటార్ ,నోవాగూడ ,లోహర్ ,ఖండాల, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.
పలుచోట్ల నీటి మధ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ప్రవాహం ఏ వైపు నుంచి వస్తుందో తెలియదు. వాగు ఎక్కడ పొంగి ప్రవహిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎటు చూసిన నీరే.. చిన్న కాలువ నుంచి పెద్ద వాగు వరకు.. అంతా నీరే. కాల్వలు, వాగులు పొంగిపొర్లుతుండటంతో రహదారులు స్థంబించిపోయాయి.

# హైదరాబాద్ నుంచి 63.83 లక్షల మంది ప్రయాణం




**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్, హైదరాబాద్, ఆగస్టు 19:** ఆర్థిక స్థిరత్వం అంతగా లభించని రోజుల్లో విమానయానం అనేది శ్రీమంతులకు మాత్రమే అందుబాటులోకి ఉండేది. పైగా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో బేగంపేట విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమానాలు, దేశీయ విమానాలు రాకపోకలు సాగించేవి. శంషాబాద్ ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించిన తర్వాత.. ఐటీ సంస్థలు, ఫార్మా సంస్థలు తామర తంపర గా ఏర్పాటయిన తర్వాత హైదరాబాద్ ముఖచిత్రం మారిపోయింది. పైగా తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికా, ఇతర దేశాలకు వెళ్లే వారి సంఖ్య పెరిగింది. ఉద్యోగాలు, చదువు, విహారయాత్ర.. కారణాలు ఏవైనా విదేశీ యానం చేసే వారి సంఖ్య దాదాపు రెట్టింపు అయింది. ఫలితంగా హైదరాబాద్ విమానాశ్రయంలో అధిక అభివృద్ధి నమోదయింది.హైదరాబాదులోని శంషాబాద్ విమానాశ్రయం జిఎంఆర్ గ్రూపు నిర్వహణలో ఉంది. గత నెలలో ప్రయాణికుల రాకపోకలకు సంబంధించి నమోదైన అభివృద్ధిని జిఎంఆర్ సంస్థ వెల్లడించింది. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి గత నెలలో 22.65 లక్షల మంది రాకపోకలు సాగించారు. కథ ఏడాది ఇదే నెలతో పోల్చినప్పుడు దాదాపు 13 శాతం అధికంగా వృద్ధి నమోదయింది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి కూడా 8 శాతం అధికంగా 63.83 లక్షల మంది ప్రయాణాలు కొనసాగించారు. ఇక గోవాలో కొత్తగా నిర్మించిన మోపా విమానాశ్రయం నుంచి రాకపోకలు సాధించే ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతోంది.. ఈ విమానాశ్రయం నుంచి 3.34 లక్షల మంది అధికంగా ప్రయాణించారు. ఇవే కాకుండా జిఎంఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఇండోనేషియా మేడాన్, ఫిలిప్పీన్స్ లోని సేపు విమానాశ్రయాలు కూడా ఉన్నాయి. ఈ అన్ని విమానాశ్రయాల నుంచి గత నెలలో 1.6 కోట్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. ఇప్పటివరకు ఈ ఏడాదిలో 4.25 కోట్ల మంది ప్రయాణికులు జిఎంఆర్ ఆధ్వర్యంలోని విమానాశ్రయాల ద్వారా రాకపోకలు సాగించారు.గతంలో ప్రయాణికులు దేశీయ ప్రాంతాలకు మాత్రమే వెళ్లేవారు. ఇప్పుడు వారిలో పూర్తిగా మార్పు వచ్చింది. చాలామంది అంతర్జాతీయ ప్రాంతాలకే వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. గత నెలలో అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య క్రితం ఏడాది నెలతో పోల్చినప్పుడు 9.3% పెరిగింది. అంతేకాదు దేశీయంగా ప్రయాణికుల సంఖ్యలో 7.1 వృద్ధి నమోదయింది. మరోవైపు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఢిల్లీ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ -1 నుంచి కార్యకలాపాలను జీఎంఆర్ గ్రూప్ మొదలుపెట్టింది. ఏసీఐ నిర్వహిస్తున్న ఎయిర్పోర్టు కార్బన్ అక్రిడిషన్ ప్రోగ్రాం లో భాగంగా ఢిల్లీ విమానాశ్రయం నెట్ జీరో కార్బన్ మిషన్ ఎయిర్పోర్ట్ హోదాను సంపాదించింది. ఈ హోదా పొందిన తొలి విమానాశ్రయం ఢిల్లీ కావడం విశేషం. ఇక ఇది మాత్రమే కాకుండా జిఎంఆర్ ఆధ్వర్యంలో ఉన్న విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు గతం కంటే పెరిగాయి. హైదరాబాద్ కు గత నెలలో 15,707, ఢిల్లీకి 37 ,757, గోవా విమానాశ్రయానికి 2,549 విమానాలు రాకపోకలు సాగించాయి. గత ఏడాదితో పోలిస్తే హైదరాబాద్ కు వచ్చిన విమానాల సంఖ్య ఏకంగా 13 % పెరిగింది. ఢిల్లీకి ఆరు శాతం, గోవా విమానాశ్రయానికి 31 శాతం అధికంగా విమానాలు రాకపోకలు సాగించాయి.

# రంజీల్లో మహమ్మద్ షమీ.. టీమిండియా రీ ఎంట్రీ అప్పుడే



**హైదరాబాద్ పెన్ పవర్:** మిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ టీమిండియా రే ఎంట్రీ విషయంలో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. స్వదేశంలో జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత షమీ భారత జట్టుకు దూరమయ్యాడు. చీలమండ గాయంతో సర్జరీ చేయించుకున్న ఈ స్పీడ్ స్టార్ ఇటీవలే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (%చీజాూ%)లో నెట్స్‌లో బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. దీంతో బంగ్లాదేశ్ తో సెప్టెంబర్ లో జరగబోయే టెస్ట్ సిరీస్ కు అందుబాటులో ఉంటాడని అంతా భావించారు. అయితే ఇప్పుడు షమీ రంజీ ట్రోఫీ బాట పట్టనున్నాడు.

34 ఏళ్ల షమీ సెప్టెంబర్ లో జరగబోయే బంగ్లాదేశ్ సిరీస్ కు దూరం కానున్నాడు. పూర్తి ఫిట్ నెస్ సాధించడానికి అతడు రంజీ ట్రోఫీ ఆడనున్నాడని తెలుస్తుంది. తన సొంత జట్టు బెంగాల్ తరపున అక్టోబరు 11న ఉత్తరప్రదేశ్‌తో మ్యాచ్ ఆడడానికి షమీ సిద్ధమయ్యాడని తెలుస్తుంది. ఈ మ్యాచ్ తో పాటు కోల్‌కతాలో బీహార్‌తో అక్టోబర్ 18న మ్యాచ్ కు షమీ అందుబాటులో ఉంటాడు. రంజీ ట్రోఫీలో కేవలం ఈ పేసర్ రెండు మ్యాచ్ లే ఆడనున్నాడని సమాచారం. దీని ప్రకారం షమీ అక్టోబర్ లో న్యూజిలాండ్ తో జరగబోయే మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు అందుబాటులో ఉండనున్నాడు.

గతేడాది వరల్డ్ కప్ లో షమీ 24 వికెట్లు తీసి టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత మడమ గాయానికి గురైన ఈ పేసర్.. సుమారు ఎనిమిది నెలలుగా

టీమిండియాకు దూరంగా ఉన్నాడు. ఫిబ్రవరి నెలలో ఎడమ చీలమండకు సర్జరీ చేయించుకున్నాడు. లండన్‌లోని ఓ హాస్పిటల్‌లో ఈ సర్జరీ నిర్వహించారు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ సిరీస్ లకు దూరమయ్యాడు.

# నేను దేశంలోనే అత్యుత్తమ స్పిన్నర్.. భారత జట్టులోకి తీసుకోండి: యువ క్రికెటర్ డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీంఇండియాలో చోటు దక్కించుకోవడం అంత సామాన్యమైన విషయం కాదు. ముఖ్యంగా స్పిన్ విభాగంలో చాలా కష్టం. స్పిన్నర్లు ఎక్కువగా ఉండే మన దేశంలో ఎంతో అనుభవమున్న యుజ్వేంద్ర చాహల్ కు సైతం జట్టులో స్థానం దక్కడం లేదు. ఇదంతా తనకు సంబంధం లేదంటూ తమిళ నాడు స్పిన్నర్.. ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ ఆడుతున్న సాయి కిషోర్ తనను భారత టెస్ట్ జట్టులో సెలక్ట్ చేయాలని డిమాండ్ చేశాడు.

దులీప్ ట్రోఫీకి ముందు సాయి కిషోర్ సెలక్టర్లు తనను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. "నేను దేశంలోని అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకడినని భావిస్తున్నాను. నన్ను టెస్ట్ మ్యాచ్‌లకు సెలక్ట్ చేస్తే నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. నేను ఎక్కువగా ఆందోళన చెందాల్సిన పని లేదు. జడేజాతో కలిసి దులీప్ ట్రోఫీ ఆడబోతున్నాను. అతని అనుభవం నాకు కలిసి వస్తుంది". అని ఈ యువ క్రికెటర్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం భారత టెస్ట్ జట్టులో అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ లాంటి స్టార్ స్పిన్నర్లున్నారు. వీరిని పక్కన పెట్టి సాయి కిషోర్ కు భారత టెస్ట్ జట్టులో అవకాశం దక్కడం కష్టంగానే కనిపిస్తుంది. సాయి కిషోర్ తన స్పిన్ తో పాతూరి బ్యాటింగ్ లోనూ మెరుపులు మెరిపించగలడు. ఆల్ రౌండర్ గా ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ తరపున 19.57 సగటుతో 5 మ్యాచ్‌లలో 7 వికెట్లు పడగొట్టి పర్వాలేదనిపించాడు. ఆ తర్వాత తమిళ నాడు ప్రీమియర్ లీగ్ లో అదరగొట్టిన ఈ యువ స్పిన్నర్.. ప్రస్తుతం బుచ్చి బాబు టోర్నీలో ఆడుతున్నాడు. ఈ టోర్నీ ముగియగానే దులీప్ ట్రోఫీతో బిజీ కానున్నాడు.



# : రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు అస్వస్థత



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ: రెజ్లర్, ఒలింపిక్ క్రీడాకారిణి వినేశ్ ఫొగాల్ అస్వస్థతకు గురైంది. పారిస్ నుంచి ఇండియాకు వచ్చిన ఆమెకు ఢిల్లీ, హర్యానలో ఘనస్వాగతం లభించింది. హర్యానాలోని బలాలికి చేరుకున్న ఆమెకు స్థానికులు ఘనస్వాగతం పలికారు.. ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి భారీ లడ్డూను బహూకరించారు. సుదీర్ఘమైన ప్రయాణంతో తీవ్రంగా అలసిపోయిన వినేశ్.. సమావేశం జరుగుతుండగానే అస్వస్థతకు గురైంది. కాసేపు కుర్చీలోనే ఉండిపోయింది. ఇప్పుడా వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

వినేశ్ ఫొగాట్ పక్కనే ఆమె పెదనాన్న మహవీర్ ఫొగాట్, రెజ్లర్ బజరంగ్ పునియా తదితరులు ఉన్నారు. కొద్దిసేపటికి మంచినీటిని తాగిన తర్వాత వినేశ్ కాస్త తేరుకున్నట్లు కనిపించింది. "ఎక్కువ సమయం ప్రయాణించడం, షెడ్యూలింగ్ కారణంగా ఆమె కాస్త ఇబ్బంది పడింది. స్వగ్రామంలో వినేశ్‌కు అద్భుతమైన స్వాగతం లభించింది" అని పునియా వెల్లడించాడు. శనివారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ఆమె మధ్యలో అభిమానులను కలుస్తూ 13 గంటల తర్వాత బలాలీకి చేరుకుంది. అర్ధరాత్రి ఇంటికి చేరిన ఆమెకు గ్రామస్తులు, ఇరుగు పొరుగు, స్నేహితులు పూల దండలతో స్వాగతం పలికారు. అంతకుముందు డబ్ల్యూఎఫ్‌పై వ్యతిరేకంగా జరిగిన నిరసన గురించి వినేశ్ మాట్లాడింది. 'ఈ పోరాటంలో మాకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. జీవితమే ఒక పోరాటం. మా పోరాటం ముగిసిపోలేదు. న్యాయం కోసం మేం ఏడాదిగా పోరాడుతున్నాం. దాన్ని కొనసాగిస్తాం. దేవుడి దయతో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం' అని తెలిపింది.



డిజైనర్ డ్రెస్‌లో కరిష్మా తన్నా అబ్బురపరిచే క్లిక్‌లు

# సామ్ బ్రేక్.. ఎంత ఆదాయం పోతుందో తెలుసా?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి తెలియనివారు ఎవరూ ఉండరేమో. ఆమె దాదాపు దశాబ్దానికి పైగా సినిమాలు చేస్తూ, దక్షిణాది ప్రజలను అలరిస్తూ వస్తున్నారు. ఆమెకు రోజు రోజుకీ క్రేజ్ పెరుగుతుందే కానీ, తగ్గుతున్నది లేదు. ముఖ్యంగా, ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్‌సిరీస్‌లో తన నటనతో జాతీయ దృష్టిని ఆకర్షించినప్పటి నుండి సమంత క్రేజ్ రోజు రోజుకీ పెరిగిపోతోంది.అయితే, ఆమె తన అనారోగ్య కారణాల వల్ల సంవత్సరం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. చాలా మంది దర్శక నిర్మాతలు ఆమెతో సినిమాలు చేయాలని ఉత్సాహం చూపిస్తున్నా కూడా ఆమె మాత్రం సినిమాలు చేయడానికి అస్సలు సముఖతగా లేరు. ఆమె తన ఆరోగ్యం పూర్తిగా సెట్ అయ్యే వరకు మళ్లీ ఎలాంటి సినిమా చేయాలని అనుకోవడం లేదు. అయితే, ఈ బ్రేక్ కి ముందు సమంత తన పారితోషకం పెంచేసింది. ఫ్యామిలీ మ్యాన్ 2 తర్వాత ఆమె తన రెమ్యూనరేషన్ ని రూ.10 కోట్లకు పెంచేసింది. ఆమె చివరగా ఖుషీ, సిటాడెల్ ల కోసం రూ.5 కోట్లు తీసుకుంది. అయితే, తాను ప్రస్తుతం సంవత్సరం పాటు బ్రేక్ తీసుకోవడంతో దాదాపు సమంత రూ30కోట్లు నష్టపోవాల్సి రావడం గమనార్హం. చేతిలో ఉన్న సినిమాలను వదులుకోవడంతో పాటు, ఆమె చేతిలో ఉన్న బ్రాండ్స్ కి కూడా దూరంగా ఉండే అవకాశం ఉంది. దీంతో, సమంత కేవలం ఒక్క సంవత్సరం గ్యాప్ తీసుకోవడం వల్ల రూ.30కోట్ల నష్టం వాటిల్లుతోందని తెలిసి ఫ్యాన్స్ షాకౌతున్నారు, అయితే, ఆమె ఆరోగ్యం కంటే, ఈ డబ్బు ఎక్కువ కాదు అని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, సమంత మూవీలకు బ్రేక్ ఇచ్చినా, ఆమె క్రేజ్ మాత్రం బాగా పెరిగింది. ఓర్మాక్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో సమంత ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఆమె అగ్ర తారలను వెనక్కి నెట్టి, మొదటి స్థానంలోకి చేరడం విశేషం. దేశంలోని స్టార్ల టాప్ ర్యాంకింగ్స్ ఇక్కడ ఉన్నాయి. వరుసగా సమంత (1) అలియా భట్ (2), దీపికా పదుకొణె (3), నయనతార (4), కాజల్ అగర్వాల్ (5) ఉన్నారు. టాప్ 10 జాబితాలో త్రిష (6), కత్రినా కైఫ్ (7), కియారా అద్వానీ (8), కీర్తి సురేష్ (9), రష్మిక మందన్న (10) చోటు దక్కించుకోవడం విశేషం.



నీలి రంగులో నికితా దత్తా యొక్క ట్రెండీ ఫోటోషూట్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com